# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.07.11.2025.**

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు వచ్చే వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ వితరణ.

ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో అధికారులకు తమ సమస్యలను ఫిర్యాదుల రూపం లో చెప్పుకోవడానికి వచ్చే భాధితులలోని వృద్ధులు మరియు దివ్యాంగుల సౌకర్యార్ధం రెడ్ క్రాస్ సొసైటీ వారు ఒక వీల్ చైర్ ను పోలీస్ కమీషనరేట్ కు వితరణ చేయడం జరిగింది.

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం గారు, వైస్ చైర్మన్ శ్రీ వెలగ జోషి గారు, కార్యదర్శి శ్రీ చిట్టిబాబు గార్లు ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలోని ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం వద్ద పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారికి వీల్ చైర్ ను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారు, అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కే.జి.వి సరిత ఐ.పిఎస్,గారు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం గారు, వైస్ చైర్మన్ శ్రీ వెలగ జోషి గారు, కార్యదర్శి శ్రీ చిట్టిబాబు గార్లు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

* * *